www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 283 | Rangareddy | Editor : Yela Purushotham | 1,Thursday,January,2026 | Pages : 4+ | Price : 3/-

## తుర్కయంజాల్ మున్సిపాలిటీని సర్కిల్‌గా ప్రకటించాలి

**తుర్కయంజాల్ ను నాలుగు డివిజన్లుగా విభజించాలి**

**బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు ఫైసల్ అలీ**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31 ( నగరనిజం ) : పూర్వ తుర్కయంజాల్ మున్సిపాలిటీని సర్కిల్ గా ప్రకటించడంతో పాటుగా నాలుగు డివిజన్ నులుగా విభజించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు ఫైసల్ అలీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం తుర్కయంజాల్ డివిజన్ లోని అయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... సుమారు లక్ష ఓటర్లు ఉన్న తుర్కయంజాల్ ను సర్కిల్ గా ప్రకటించకుండా ప్రభుత్వం తుర్కయంజాల్ ప్రజలకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. శాస్త్రీయ బద్ధంగా విభజన చేస్తే తుర్కయంజాల్ సర్కిల్ గా అవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే తుర్కయంజాల్ ను సర్కిల్ గా ప్రకటించడంతో పాటుగా నాలుగు డివిజన్ లుగా విభజించాలని అయన కోరారు. ఇప్పటికే ఈ ప్రాంతం నుంచి సుమారు 1200లకు పైగా అభ్యంతరాలు ఇచ్చిన ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం దారుణం అన్నారు. అదేవిధంగా శంషాబాద్ జోన్ నుంచి ఎల్బీనగర్ జోన్ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ ను సర్కిల్ గా ప్రకటించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ





కొత్తపేట్ డిసెంబర్ 31 (నగర నిజం)గత 16 సంవత్సరాలుగా మొగుళ్ళపల్లి యువసేన ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రముఖ సంఘ సేవ సేవకుడు గురు స్వామి ఉపేందర్ గుప్త తెలిపారు. కొత్తపేట్ లోని శ్రీ ధ్యాస ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్ప మాల వేసుకుని నియమ, నిష్టలతో 41 రోజు దీక్ష పూర్తి చేసి నేడు ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి మహా పడిపూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 16 సంవత్సరాలుగా దాతల సహకారం తో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారి ఇచ్చిన ప్రోత్సాహం సహకారం ఎప్పటికీ మర్చిపోలేనిది అని ఉపేందర్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహ గుప్త,మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సర్పంచ్ అశోక్ రెడ్డికి ఘన సన్మానం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్,31,(నగర నిజం): గజ్వేల్ మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పిడిచే డ్ సర్పంచ్ అశోక్ రెడ్డిని బుధవారం గజ్వేల్ లో ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య నాయకుడు సుధాకర్ గుప్తా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అశోక్ రెడ్డి ప్రముఖ న్యాయవాదిగా విశేష సేవలు అందిస్తూ గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ గా ఎన్నికై మండల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగిందని, పిడిచేడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అలాగే అశోక్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్, గాల్ రెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమిద్ద గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి**

**కొత్త సంవత్సరంలో అందరూ కొత్త ఆశలతో ముందుకు సాగాలిచెడును వదిలిపెట్టి... మంచిని స్వీకరించాలి**

**కురుమిద్ద గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య - శ్రీరాములు**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31 ( నగరనిజం ) : 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కురుమిద్ద సర్పంచ్ నీలం శ్రీవిద్య – శ్రీరాములు ఆకాంక్షించారు. 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని వారు కురుమిద్ద గ్రామ ప్రజలకు, యాచారం మండల ప్రజానీకానికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఈ 2026వ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి పౌరునికి చేరుతూ నూతన సంవత్సరం నూతన ఆలోచనలతో ప్రతి ఒక్కరూ అభివృద్ధిలోకి రావాలని అందరి ఆకాంక్షలు నెరవేరాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 2025 ఏడాదిలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నూతన ఏడాదిలో మరింత పట్టుదల కృషితో సవాళ్ళను అధిగమించి విజయాలను కైవసం చేసుకోవాలని అన్నారు. కొత్త సంవత్సరంలో అందరూ కొత్త ఆశలతో ముందుకు సాగాలని అన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ప్రజల జీవితాల్లో సుఖ,సంతోషాలు కలిగి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంలో నూతన ఆలోచన విధానంతో ముందుకెల్లాలని అన్నారు. 2026 సంవత్సరం ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సుఖ,సంతోషాలు వెల్లివిరియాలని, సిరిసంపదలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షించారు. గత అనుభవాలను నెమరు వేసుకుంటూ పొరపాట్లకు తావు లేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. 2026 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ గెలుపు నంధించే సంవత్సరం కావాలని కోరుకుంటూ ప్రజలందరికీ వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రజలందరికీ వారు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## గజ్వేల్ నియోజకవర్గ, మున్సిపాలిటీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నగర నిజం రిపోర్టర్ గజ్వేల్ సాయిలు**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 31,(నగరనిజం): గజ్వేల్ నియోజకవర్గ, మున్సిపాలిటీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గం నగర నిజం రిపోర్టర్ గజ్వేల్ సాయిలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం మరియు మునిసిపాలిటీ ప్రజలు నూతన సంవత్సర సందర్భంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కొత్త సంవత్సరంలో అనుకున్న ప్రతి కార్యక్రమాలు నెరవేరాలని కోరుకున్నారు.

## హాలో ఓసీ,ఛలో వరంగల్



కర్మన్ ఘాట్ డిసెంబర్ 31 (నగర నిజం)ఓసిల హక్కుల సాధన కోసం జనవరి 11వ తేదీన ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ ఒ సైన్స్ కాలేజి మైదానం లో నిర్వహించనున్న ఓసీల సింహగర్జన పోస్టర్ ను కార్మన్ ఘాట్ లోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్ లో ఆవిష్కరించిన ఓసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ.జాతీయ,రాష్ట్రస్థాయి ఓ.సి. కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ.సి. ఈ.డబ్లూ. ఎస్. సర్టిఫికెట్ జారీ కి షరతులులేని 5 సంవత్సరాల కాలపరిమితి కలిగియుండాలి అని అన్నారు.ఓ.సి. ఈ.డబ్లూ.ఎస్. విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలి అని తెలిపారు. ఓ.సి. ఈ.డబ్లూ. ఎస్. బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చెయాలి ప్రభుత్వాన్ని కోరారు. ఓ.సి. ఈ.డబ్లూ. ఎస్. సర్టిఫికెట్ జారీకి ఆదాయ పరిమితి 8 లక్షల నుండి 10లక్షల వరకు పెంచాలి అని తెలిపారు.ఈ.డబ్లూ.ఎస్. విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70మార్కులకి తగ్గించి న్యాయం చేయాలని కోరారు.ఓ.సి. ఈ.డబ్లూ. ఎస్. వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి డిమాండ్ చేశారు.ఈ న్యాయబద్ధమైన డిమాండ్లు సాధించుకోవడం కోసం ఈ బహిరంగ సభను ఏర్పాటు చేసి తమ సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, గణేష్ గుప్తా. చింతల రవికుమార్, లక్ష్మయ్య గుప్తా శ్రీనివాస్ గుప్తా నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి, కెరెడ్డిపల్లి శ్రీనివాస్ గుప్తా ఆగిరి వెంకటయ్య బిల కంటి కిరణ్ కుమార్, సూరిశెట్టి శ్రీనివాస్, కే రాజశేఖర్ గుప్తా, కూర రమేష్ గుప్తా, రాముని రామనాథం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి






గజ్వేల్ ఏసిపి నరసింహులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్, 31,(నగర నిజం): గజ్వేల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కాసుల ఉమ్మారెడ్డి, 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి ఆధ్వర్యంలో గజ్వేల్ పిఎన్ఆర్ గార్డెన్ లో వీడ్కోల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా విధులు నిర్వహించి ఆరోగ్యంగా రిటైర్ అవుతున్న ఉమ్మారెడ్డిని అభినందించి వారి యొక్క కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేయడం జరిగింది.పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది.ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని కొనియాడారు. తెలిపారు.పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు.పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, మరియు ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ఉమ్మారెడ్డి నిర్వహించిన విధుల గురించి ఉమ్మారెడ్డి పోలీస్ శాఖలో అందించిన సేవలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉమ్మారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం

**ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**జెండా ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్.**



మొయినాబాద్,31 డిసెంబర్ (నగర నిజం):విద్యార్థి పోరాటాల వేగుచుక్కగా నిలిచిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మొయినాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావాన్ని స్మరి స్తూ విప్లవ వీరుడు భగత్సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థిఫెడరేషన్ 1970 సంవత్సరంలో కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 'అధ్యయనం– పోరాటం' నినాదంతో ప్రారంభమైందన్నారు. నేడు దేశవ్యాప్తం గా 30 లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. దేశంలో చదువుతున్న ప్రతి విద్యార్థికీ నాణ్యమైన, శాస్త్రీయమైన, ఉచిత విద్య అందాలనే లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తూ అశాస్త్రీయమైన, చరిత్రను వక్రీకరించే విద్యను ప్రవేశపెడుతోందని తీవ్రంగా విమర్శించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండేండ్లు గడిచినా విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ , ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ అధ్యక్ష కార్యదర్శులు , రేశ్వంత్,చరణ్ గౌడ్, ఉపాధ్యక్షులు , ఎండి. ఇర్ఫాన్, చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు, ఇర్ఫాన్, మాల చందు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరుఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన ట్రాఫిక్ జామ్

**తీవ్ర అవస్థలు పడిన వాహనదారులు**

**చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసిన ప్రజలు**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 31:::వికారాబాద్ జిల్లా తాండూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన తరచుగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు, వాహదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. తద్వారా సకాలంలో వెళ్లేందుకు, వారి వారి గమ్యస్థానాలకు చేరేందుకు వీలులేక ప్రజలు, వాహన దారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ముఖ్యంగా తాండూర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వాహనాలు నడపడంతో ట్రాఫిక్ జామ్ కావడానికి కారణం అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇలా ప్రతిరోజు తాండూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనా ఏదో ఒక సమయంలో ట్రాఫిక్ జామ్ కావడంతో గంటల తరబడి బ్రిడ్జి పైన వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని వాహనాదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దృష్టి సారించి.. ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

కేశంపేట మాజీ జెడ్పిటిసి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలుషాద్ నగర్, 31 డిసెంబర్ (నగర నిజం) :కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల ? శ్రవణ్ రెడ్డి దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని ఎఫ్‌సీఎన్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎఫ్‌సీఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ గీతా, డాక్టర్ థామస్ హాజరై విశాల దంపతులను సత్కరించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, సేవా భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక వాతావరణం ఆత్మీయంగా, ఆనందోత్సాహాలతో సాగింది. తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మాజీ జెడ్పిటిసి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు





షాద్ నగర్, 31 డిసెంబర్ (నగర నిజం) :కేశంపేట మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని ఎఫ్‌సీఎన్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎఫ్‌సీఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ గీతా, డాక్టర్ థామస్ హాజరై విశాల దంపతులను సత్కరించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, సేవా భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక వాతావరణం ఆత్మీయంగా, ఆనందోత్సాహాలతో సాగింది. తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి గౌడ సంఘం నేతల వినతి**




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 31 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బొంగులూరులో సర్వే నెంబర్ 81, 82, 83, 84, 85, 86 లో ఉన్న 35 తాటి చెట్లను భూ యజమానులతో కుమ్మక్కై గౌడ సంఘం ప్రెసిడెంట్ సత్తయ్య గౌడ్ చెట్లను నరికించాడని గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. గీత వృత్తిని నమ్ముకుని సుమారుగా 40 మంది గీత కార్మికులు బతుకుతున్నారని, అలాంటివారిని కడుపు కొట్టి చెట్లు నరికేయడం దుర్మార్గమని అన్నారు. గ్రామంలో సొసైటీ అనుమతులు లేకుండా సత్తయ్య గౌడ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూ యజమానులతో కుమ్మక్కై సత్తయ్య గౌడ్ డబ్బులు తీసుకొని చెట్టు నరికించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాటి చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని గీత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు శేఖర్ గౌడ్, నరసింహ గౌడ్, జంగయ్య గౌడ్, యాదగిరి గౌడ్, సదానంద గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సంఘాలది 'కపట నాటకం'.. సర్కార్‌ది 'స్నేహ హస్తం'!



**టి.ఎస్.జే.యు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని**

**పదేళ్లు నిద్రపోయిన సంఘాలే..**

**నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాయి - ఆ ఆందోళనల వెనుక ఉన్నది జర్నలిస్టుల సంక్షేమం కాదు..**

**స్వార్థ రాజకీయమే - రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది జర్నలిస్టు ఫ్రెండ్లీ విధానం:**

**తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టీకరణ ?**

**కమిషనర్‌తో భేటీలో సమస్యల పరిష్కారంపై హామీ**

హైదరాబాద్ డిసెంబర్ 31 (నగర నిజం): "ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అక్రిడిటేషన్ రగడకు కారణం ప్రభుత్వం కాదు.. దశాబ్దాలుగా వ్యవస్థను శాసిస్తున్న కొన్ని యూనియన్ల స్వార్థమే. గత బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా పెదవి విప్పని, పాదం కదపని నాయకులు.. ఇప్పుడు చేస్తున్న ధర్నాలు కేవలం 'కపట నాటకాలు' మాత్రమే. కానీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం మాత్రం జర్నలిస్టుల పట్ల అత్యంత సానుకూలంగా ఉంది" అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టం చేసింది.మంగళవారం సమాచార శాఖ కమిషనర్‌ను కలిసిన అనంతరం టి.ఎస్.జే.యు. నాయకులు మాట్లాడుతూ , సంఘాల మోసాన్ని నమ్మొద్దు: "గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టు నిధులు పక్కదారి పడుతున్నా, ఇన్సూరెన్స్ ఆగిపోయినా చోద్యం చూసిన కొన్ని సంఘాలు.. ఇప్పుడు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయి. జీవో రూపకల్పనలో లోపాలకు కారణం ఆ సంఘాల తప్పుడు సలహాలే. ఇప్పుడు జర్నలిస్టులు తిరగబడేసరికి.. ప్లేట్ ఫిరాయించి ఆందోళనల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నాయి. జర్నలిస్టులు ఈ మోసాన్ని గమనించాలి" అని టి.ఎస్.జే.యు.హెచ్చరించింది.ప్రభుత్వం సానుకూలం – కమిషనర్ భరోసా: "జర్నలిస్టుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందన చాలా సానుకూలంగా ఉంది. అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం చేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు" అని తెలిపారు.చర్చల్లోని ముఖ్యాంశాలు – విజయాలు:ఇన్సూరెన్స్ పక్కా: జర్నలిస్టుల కుటుంబాలకు రక్షణగా నిలిచే 'గ్రూప్ ఇన్సూరెన్స్' పథకాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, త్వరలోనే దీనిపై నిర్ణయం వెలువడుతుందని తెలిపారు.డెస్క్ జర్నలిస్టులకు గుర్తింపు: క్షేత్రస్థాయి జర్నలిస్టులతో సమానంగా డెస్క్ జర్నలిస్టులకు కూడా ప్రభుత్వ పథకాలు, అక్రిడిటేషన్ వర్తింపజేసేలా జీవోలో మార్పులు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.చిన్న పత్రికలకు న్యాయం: గతంలో మాదిరిగా కాకుండా, చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ ప్రక్రియను సరళతరం చేసి, వాటికి అండగా ఉంటామని ప్రభుత్వం చెప్పినట్లు వెల్లడించారు.ప్రజా ప్రభుత్వంపై నమ్మకం ఉంది: కొన్ని సంఘాలు చేస్తున్న విష ప్రచారాన్ని నమ్మవద్దని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టుల పక్షపాతని.. త్వరలోనే అన్ని సమస్యలకు సానుకూల పరిష్కారం లభిస్తుందని టి.ఎస్.జే.యు. ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో టి.ఎస్.జే.యు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని , ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల, ఆర్గ నైజింగ్ సెక్రటరీ క్రాంతి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు పెడతామంటే అడ్డుకుంటాం

**బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత బిజెపి, కాంగ్రెస్ పార్టీలదే**

**బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీ వేదికగా రాజకీయ కార్యచరణ ప్రకటించాలి**

**ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు పెడతామంటే అసెంబ్లీ ముట్టడిస్తానీ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**




హైదరాబాద్ డిసెంబర్ 31 (నగరనిజం న్యూస్ ); బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే వేలాది మందితో రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు నేడు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, గుజ్జ కృష్ణ సమన్వయం తో అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది ఈ సమావేశానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కాంగ్రెస్ నేత వి.హెచ్, టిఆర్ఎస్ నేతలు సీ మధుసూనా చారి, వి శ్రీనివాస్ గౌడ్, టీజేఎస్ నేత పల్లె వినయ్, సిపిఐ నేత ధనుంజయ నాయుడు హాజరయ్యారు మొదటగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ప్రభుత్వం ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిర్వహిస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తి లేదని కామారెడ్డి డిక్లరేషన్ చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రాజకీయ పోరాట కార్యక్రమం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్లు పెంచకుండా బిజెపి మోకాలు అడ్డుతుందని, బిజెపికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే నూతన సంవత్సరంలోనైనా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జనవరిలో బీసీ సర్పంచుల రాష్ట్ర సమాచార ఏర్పాటు చేస్తామని ఫిబ్రవరి రెండో వారం నుండి బీసీల రథయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి ఏప్రిల్ మాసంలో లక్షల మందితో హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు బీసీల పోరాట ఫలితంగానే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు 86% సర్పంచులుగా గెలిచారని ఇది తమ పోరాట విజయమని ఆయన తెలిపారు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశం జాతీయస్థాయి పరిధిలో ఉందని బీసీ సంఘాలు ఒక్కతాటి మీదికి వచ్చి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జాతీయస్థాయిలో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఓబీసీ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ సామాజిక న్యాయం అమలు చేయడానికి ముందు వరుసలో ఉన్నారని మోడీ గారిని ఒప్పించి మెప్పిచ్చి బీసీ రిజర్వేషన్లు సాధిద్దామని త్వరలోనే ప్రధాని మంత్రి సమయం కోరుతామని బీసీ రిజర్వేషన్ అంశంలో ప్రధానమంత్రిని కలవడానికి ప్రయత్నిస్తానని దత్తాత్రేయ వెల్లడించారు కాంగ్రెస్ నేత వి హనుమంతరావు మాట్లాడుతూసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని పైన ఒత్తిడి పెంచడానికి వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రైవేటు బిల్లు ప్రవేశపెడతామని ప్రవేటు బిల్లు ప్రవేశపెట్టే బాధ్యతను కూడా కాంగ్రెస్ సాధిస్తారని తనకు అప్పజెప్పిందని ఆయన వెల్లడించారు బీసీ రిజర్వేషన్ అంశంపై ప్రైవేట్ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టిన తర్వాత బీసీలకు అణుకులు ఎవరో వ్యతిరేకులు ఎవరో తేలిపోనుందని అందరూ అనుకూలమైతే బీసీ బిల్లు ఆమోదమై 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ఆయన వెల్లడించారు టిఆర్ఎస్ శాసనసభ పక్ష నేత సిరికొండ మధు సుధనా చారి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యా, ఉద్యోగాలు, చట్ట సభలలో మరియు కాంట్రాక్ట్ లలో 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్లు కల్పించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. లేకుంటే తెలంగాణ ఉద్యమం తరహా ప్రజలతో మమేకమై ప్రజా ఉద్యమాలతో ఉద్యమ కార్యచరణ ప్రకటించి 42% బీసీ రిజర్వేషన్లు సాధిద్దామని పిలుపు నిచ్చారు. సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసం చేయడమే కాకుండా, ఉన్న రిజర్వేషన్లను తగ్గించి 17% రిజర్వేషన్లు మాత్రమే బీసీలకు ఇవ్వడం జరిగిందనీ.కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు అనుకుంటే వెంటనే బీసీ రిజర్వేషన్లు ఇవ్వొచ్చు, కానీ బిజెపి పార్టీ తనకు పట్టనట్లు, సంబంధం లేదన్నట్లు ఉంటు, బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్, బిజెపి పార్టీ లే అని వారు విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పై బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది, అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానానికి మద్దతు తెలపడం జరిగింది, అఖిల పక్ష భేటీలో మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కోచెర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా, బీసీ మహిళా సంఘం అధ్యక్షులు బి మని మంజరి సాగర్, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, కాటేపల్లి వీరస్వామి, పిట్ల శ్రీధర్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ మట్ట వెంకట్ గౌడ్, జాజుల లింగం గౌడ్, ఇదిగ శ్రీనివాస్ గౌడ్, వేముల రామకృష్ణ, గూడూరు భాస్కర్ మేరు, ఉదయ్ నేత, తారాకేశ్వరి, మాధవ్ మేరు, తదితరులు పాల్గొన్నారు.

# మంద సంజీవరెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

**గౌరవ డాక్టరేట్ తో సన్మానించిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ**




హైదరాబాద్ డిసెంబర్ 31 (నగరనిజం న్యూస్ );ప్రజాసేవలో అలుపెరుగని సేవలు అందించినందుకు గాను, రాజకీయాల్లో ప్రజల నుంచి మన్నలను పొందినందుకు గాను తెలంగాణ రాష్ట్ర మాజీ పొల్యూషన్ బోర్డు మెంబర్ బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఘట్కేసర్ మాజీ జడ్పిటిసి మంద సంజీవరెడ్డి అన్న గారికి అరుదైన గుర్తింపు లభించింది. ఈ మేరకు పూడాచేర్రీ లో ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా మంద సంజీవ రెడ్డి అన్న మాట్లాడుతూ డాక్టరేట్ అందజేసి గౌరవించిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ సభ్యులకు ధన్యవాదాలు అని, ప్రజా సేవలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డును అందజేశారని అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఇచ్చినందుకు ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మంద సంజీవరెడ్డి అన్నారు.

# గ్రేటర్ ఉప్పల్ మున్సిపల్ కార్పోరేషన్' పేరు పెట్టాలి!

**సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ భారత సుదర్శన్**



హైదరాబాద్ డిసెంబర్ 31.(నగరనిజం)సోయిలేని, వెన్నెముక లేని రాజకీయ నాయకులతో 'ఉప్పల్ అస్థిత్వం' పూర్తిగానీరుగారిపోతోందని సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ భారత సుదర్శన్ అన్నారు. అన్ని రకాలుగా 'ఉప్పల్ ప్రాంతం' గ్రేటర్ హైదరాబాద్ లో అత్యంత కీలకంగా ఉన్నా కూడా ప్రభుత్వం తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన చెందారు.అటుమల్కాజిగిరి..ఇటు ఎల్బీనగర్ ప్రాంతాలకు కేంద్రంగా ఉన్న 'ఉప్పల్ ప్రాంతం'ను విస్మరిస్తూ కొందరుఉన్నతాధికారులుఉప్పల్,మల్కాజిగిరి, ఎల్బీనగర్ జోన్లతో 'గ్రేటర్ ఉప్పల్ మున్సిపల్ కార్పోరేషన్' పేరు పెట్టకుండా 'గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్' పేరు పెట్టేందుకు ప్రయత్నించడం తీవ్ర అన్యాయమని భారత సుదర్శన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారణం ఇక్కడి సోయిలేని, వెన్నెముక లేని రాజకీయ నాయకులని సుదర్శన్ ఆవేదనచెందారు.ఆనాడు తాము 'ఉప్పల్ జిల్లా'ను ఏర్పాటు చేయాలని, మెట్రో కి 'ఉప్పల్ మెట్రో స్టేషన్' అని పేరు పెట్టాలని కొట్లాడినా అధికారులు నియంతృత్వ పోకడలతో 'ఉప్పల్ అస్థిత్వం, ఆత్మగౌరవం' ను కాలరాసారన్నారు. జరుగుతున్న పరిణామాలతో కలత చెందే తాను స్పందించాల్సి వస్తోందని సుదర్శన్ తెలిపారు. ఇప్పటికైనా 'గ్రేటర్ ఉప్పల్ మున్సిపల్ కార్పోరేషన్' ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే 'ఉప్పల్ అస్థిత్వం, ఆత్మగౌరవం' కోసం ప్రజల్ని మరింత చైతన్యపరిచి ఆందోళనలను చేస్తామని ఆయన తెలిపారు.

నగరనిజం

# డీలిమిటేషన్ డ్రాఫ్ట్‌పై భారతీయ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరాలు

**జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసి బిజెపి ప్రతినిధుల బృందం**

**జనాభా ప్రామాణికమా?విస్తీర్ణం ప్రామాణికమా? ఓటర్ల సంఖ్య ప్రామాణికమా**

**ప్రశ్నించిన ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్.**



హైదరాబాద్.డిసెంబర్ 31 (నగరనిజం): జీహెచ్ఎంసీ పరిధిని విస్తరిస్తూ, శివారు మున్సిపాలిటీలను విలీనం చేసి, ప్రస్తుతం ఉన్న 150 డివిజన్లను 300 డివిజన్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన డీలిమిటేషన్ డ్రాఫ్ట్‌పై భారతీయ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో జరుగుతున్న డీలిమిటేషన్ ప్రక్రియను పర్యవేక్షించే భాగంగా, బీజేపీ డీలిమిటేషన్ పర్యవేక్షణ కమిటీ సభ్యులు జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసి ఈ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ , పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గౌతం రావు , మాజీ మేయర్ బండా కార్తీక రెడ్డి , బీజేపీ నాయకులు శ్రీకాంత్ , భానుప్రకాష్ , మహేందర్ ' రాధా ధీరజ్ రెడ్డి తో కూడిన బీజేపీ ప్రతినిధి బృందం పాల్గొని, డీలిమిటేషన్‌లో ఉన్న లోపాలు, అభ్యంతరాలపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లింది.అనంతరం.. జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన అనంతరం బిజెపి మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూమా చర్చల సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులు విడుదల చేసిన 300 డివిజన్ల తుది జాబితా అనేక తప్పులతడకలతో నిండి ఉందని మేము స్పష్టంగా ప్రశ్నించాం. ఒక్కొక్క అంశంపై నిలదీసి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేసినప్పటికీ, జీహెచ్ఎంసీ అధికారుల నుంచి ఒక్క స్పష్టమైన సమాధానం కూడా రాలేదన్నారుఒక్క డివిజన్ రెండు శాసనసభ నియోజకవర్గాల్లో ఉండటం,ఒక్క డివిజన్ రెండు రెవెన్యూ జిల్లాల్లో విస్తరించి ఉండటం,జనాభా ప్రామాణికమా? విస్తీర్ణం ప్రామాణికమా? ఓటర్ల సంఖ్య ప్రామాణికమా?ఇలాంటి మౌలిక అంశాల్లో ఏ ప్రామాణికాన్ని తీసుకొని జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచారో చెప్పాలని ప్రశ్నించగా, దానికి కూడా అధికారులు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు.ఇది జీహెచ్ఎంసీ స్వయంగా రూపొందించిన 300 డివిజన్ల మ్యాప్‌లా కనిపించడం లేదని, గాంధీభవన్, దారుస్సలాంలో కూర్చొని ఒక ప్రైవేట్ సర్వే ఏజెన్సీ రూపొందించిన ప్రతిపాదనలా ఉందని మేము కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులు కూడా తబ్బిబ్బుకు గురైన పరిస్థితి కనిపించింది.డీలిమిటేషన్‌పై ప్రజల నుంచి దాదాపు 10 వేల అభ్యంతరాలు, సూచనలు వచ్చినప్పటికీ, వాటికి సమాధానం చెప్పే తీరిక కూడా జీహెచ్ఎంసీకి లేదని స్పష్టమవుతోంది. అక్కడక్కడ కేవలం పేర్లు మాత్రమే మార్చారు తప్ప, సహజ భౌగోళిక స్వరూపం, జనాభా సమతుల్యత, ఓటర్ల ప్రామాణికం వంటి కీలక అంశాల్లో ఎక్కడా దిద్దుబాటు జరగలేదు.జీహెచ్ఎంసీ ప్రజలను అడ్డుపెట్టుకుని, విస్తీర్ణాన్ని కారణంగా చూపుతూ వేల కోట్ల రూపాయల విదేశీ రుణాలు తెచ్చుకోవాలనే లక్ష్యంతోనే ఈ పరిధి విస్తరణ జరిగిందని భారతీయ జనతా పార్టీ ఆరోపిస్తోంది.ఇది సాధారణ, సామాన్య పౌరులకు మెరుగైన పరిపాలన అందించేందుకు కాదు.. కేవలందారుస్సలాం–గాంధీభవన్ చేతుల్లో జీహెచ్ఎంసీని అప్పగించేందుకు రూపొందించిన ప్రక్రియలా కనిపిస్తోంది తప్ప,ప్రజాప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయంగా కనిపించడం లేదు.ఇది సామాన్య పౌరులకు మెరుగైన పాలన అందించాలనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయం కాదని స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం గాంధీభవన్, దారుస్సలాం చేతుల్లో జీహెచ్ఎంసీని అప్పగించేందుకే రూపొందించిన ప్రణాళికలా ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ఉందని భారతీయ జనతా పార్టీ అభిప్రాయపడుతోంది.నిన్న కూడా నగరంలో కుక్క కాటుతో ఒక పసిప్రాణం తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకున్నప్పటికీ, కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా కూడా ప్రభుత్వం ఇప్పటివరకు జీహెచ్ఎంసీలో కనీస పరిపాలన అందించలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వం, అధికారులు 300 డివిజన్లలో ప్రజలకు ఎలా సమర్థవంతమైన పాలన అందిస్తారు? అనే తీవ్రమైన సందేహం ప్రజల్లోఉత్పన్నమవుతోందన్నారుఈ ప్రజావ్యతిరేక, అవ్యవస్థిత డీలిమిటేషన్ ప్రక్రియపై భారతీయ జనతా పార్టీ స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, ప్రజల్లోకి వెళ్లిఉద్యమిస్తుందన్నారు.దారుస్సలాం–గాంధీభవన్ నిరంకుశ పరిపాలన తీరును ప్రజల ముందు ఎండగడతామన్నారు.జీహెచ్ఎంసీ విస్తరణ పేరిట జరుగుతున్న అక్రమాలు, ప్రజావ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# -న్యూ ఇయర్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి -

# కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్

**శంషాబాద్ వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్**



రాజేంద్రనగర్,డిసెంబర్ 31(నగరనిజం ప్రతినిధి):2026 కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో శంషాబాద్ జోన్ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు ప్రకటించారు.2025 డిసెంబర్ 31 దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.... కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని దేవుడిని వేడుకుంటున్నట్లు ప్రసన్న లింగం యాదవ్ ప్రకటించారు. 2025 సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారని, అదేవిధంగా 2026 సంవత్సరంలో జరిగే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలతో పాటు ఇతర ఎన్నికల్లో సైతం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ప్రసన్న లింగం యాదవ్ విశ్వసం ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ప్రశంసించారు. ఈ నేపథ్యంలోనే ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను భారీ మెజార్టీతో గెలిపించారని గుర్రంపల్లి ప్రసన్న లింగం యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో గురువారం నుండి ప్రారంభం కాబోతున్న కొత్త సంవత్సరం ప్రజలతోపాటు అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు ప్రసన్న లింగం యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్వాల్ గూడ తోపాటు శంషాబాద్ జోన్ ప్రజానీకానికి ప్రసన్న లింగం యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కుంట్లూర్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి**

**కొత్త సంవత్సరంలో అందరూ కొత్త ఆశలతో ముందుకు సాగాలిచెడును వదిలిపెట్టి... మంచిని స్వీకరించాలి**

**కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి**



